క్లుప్తంగా

ముందస్తు అరెస్ట్



రాయపర్తి : తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ హనుమకొండ, వరంగల్ సిటీ పర్యటన సందర్భంగా స్థానిక పోలీసులు శుక్రవారం కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. మండల యూత్ అధ్యక్షుడు ఎండీ మహమూద్, కోతి వీరన్న, గ్రామఅధ్యక్షుడు మచ్చ రమేష్, గారె భిక్షపతి ఉన్నారు.

‘ఉపాధి’ పనుల పరిశీలన

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని వడ్లకొండలో చేపట్టిన ఫాంపాండ్ ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్ పరిశీలించారు. ఉపాధి హామీ పనికి హాజరైన కూలీల హాజరు తీసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్, క్షేత్ర సహాయకురాలు రజిత పాల్గొన్నారు.

బాలల రక్షణపై అవగాహన



నెక్కొండ : బాలల రక్షణ అందరి బాధ్యత అని లోడి సాంఘిక సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ మమత అన్నారు. మండలంలోని బొల్లికొండలో సర్పంచ్ బానోత్ శ్రీధర్ అధ్యక్షతన శుక్రవారం బాలల పరిరక్షణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామగ్రామాన బాలల పరిరక్షణ, సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 18 ఏళ్లలోపు బాలబాలికల కోసం కమిటీలు పాటుపడాలని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు ప్రశాంతి, రాహుల్, గ్రామ కార్యదర్శి పెంటయ్య, అంగన్‌వాడీ టీచర్లు గ్రేసమ్మ, రాజేశ్వరీ, ఆశ కార్యకర్త కవిత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



సంగెం : మండలంలోని గవిచర్లలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బాషిపాక భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామ్‌జ్యోతి, ఉపాధ్యక్షుడిగా నూనె వేణు, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల హరిష్, కార్యదర్శిగా ఎల్దొండ సుమన్, సంయుక్త కార్యదర్శిగా తాటికాయల రమేష్, కోశాధికారిగా గాలి సంపత్, కార్యవర్గసభ్యులు, సలహాదారులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాశ్రీనివాస్, ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, ఉప సర్పంచ్‌యాకయ్య, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ‘ఉచితాల’పై కాంగ్రెస్ నాయకుల నిరసన



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. కర్ణాటకలో బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఓట్ల కోసం ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నా ఉచిత వాగ్దానాన్ని వారు నిరసించారు. బీజేపీ ప్రజలను మభ్యపెట్టే విధంగా వాగ్దానాలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుపాకి సంతోష్‌కుమార్, 15వ డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్, నాయకులు ఎల్లారపు భరత్‌కుమార్, దాసారపు సారయయ, మొట్టుపల్లి రమేశ్, బోలె బోయిన శివ, అంకేశ్వరపు రాజు, గాదె శ్రీధర్ పెంతల రవి, ప్రవీణ్, వల్లెం సాయి, ఉదయ్, అన్వేష్, రాకేశ్‌లు పాల్గొన్నారు.

‘సైడ్‌బర్మ్ మరిచారు’



ఖానాపురం : మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. కాగా కాంట్రాక్టర్ సైడ్‌బర్మ్‌లు పోయకుండానే చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కొత్తూరు, రంగాపురం వైపు వెళ్లే కార్లు, ద్విచక్ర వాహనదారులు పెద్ద వాహనాలు వచ్చిన సమయంలో పక్కకు వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడిపోతున్నారు. మండల అధికారులతో పాటు పంచాయతీరాజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు సైడ్‌బర్మ్‌లు పోయించాలని వాహనదారులు కోరుతున్నారు.

విద్యుత్ అంతరాయం ఉండొద్దు

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు

నర్సంపేట : డివిజన్‌లో ఎక్కడా కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణ, భద్రతా ప్రమాణాలపై క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విధి నిర్వహణలో భద్రతా చర్యలను తప్పక పాటిస్తామని సభికులచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ఈదురు గాలుల వల్ల స్తంభాలు విరిగిపోవడం, అనేక రకాల ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీగలు తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్ విఫలం కావడం తదితర అజాగ్రత్తతో వ్యవహరించడం వల్ల వినియోగదారులు, ఉద్యోగులు ప్రమాదాలకు లోనవుతున్నారని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన రంగంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు జాగ్రత్తతో మెలగాలని, అందుకు సంబంధించిన భద్రతా చర్యలు తప్పక పాటించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన సందర్భంలో ప్రజలచే ఒత్తిడి ఉండడం సహజమని, అలాంటి సందర్భంలో ఎలాంటి ఆందోళన చెందకుండా అనుభవజ్ఞులైన ఉద్యోగుల సహకారంతో ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయానికి అందించే విద్యుత్ వల్ల రైతుల పంట పొలాల్లో మోటార్ల షార్ట్ సర్క్యూట్, పంట పొలాల్లో స్తంభాలు విరిగిపోవడం, కరెంటు తీగలు తెగిపోవడం వంటి విషయాల్లో తక్షణమే స్పందించి ప్రమాదాన్ని నివారించాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ ప్రమాదం సంభవిస్తే అక్కడ ప్రమాద హెచ్చరికలు జారీ చేసి నివారణ చర్యలు చేపట్టి ప్రమాదాని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ మధుసూదన్‌రావు, డీఈలు ఆనందం, సదానందం, హర్షి, ఏడీఏలు, అన్ని మండలాల ఏఈలు, సబ్ ఇంజనీర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూత్, సోషల్ మీడియా కమిటీల పనితీరుపై నేడు సమీక్ష

బీఆర్‌ఎస్ యువజన విభాగం యూత్ కమిటీల నిర్వహణకు సంబంధించి గ్రామ, మండల, పట్టణ కమిటీలను పటిష్ఠం చేయడం, వాటి పనితీరుపై నేడు(శనివారం) పట్టణంలోని పద్మశాలీ గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

నర్సంపేట పట్టణంలోని శివాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నగర సంకీర్తన, హనుమాన్ శోభాయాత్ర, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శోభాయాత్రను ప్రారంభించగా హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా సర్వాపురంలోని హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల మనోహర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు గుంటి కిషన్, యువరాజు, పుల్లూరి స్వామి, మండల శ్రీనివాస్, కానుగంటి రాజన్న, వెంకన్నగౌడ్, సత్తు అశోక్, తక్కళ్లపల్లి సంపత్‌రావు, ఓడపల్లి గోవర్ధన్, హనుమాన్ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామ శివారు బాలాజీ విద్యాసంస్థలల్లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేయగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందించారు. బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిహరన్, ఏఓ సురేష్, కోఆర్డినేటర్ నారాయణ, కోఆర్డినేటర్ పవనకుమారి, తదితరులు పాల్గొన్నారు.

‘బహిరంగ చర్చ నిర్వహించాలి’



మాట్లాడుతున్న వేముల సాంబయ్యగౌడ్

నర్సంపేట : కుల సంఘాల భవనాల నిర్మాణ విషయంలో మున్సిపాలిటీ అధికారులు కుల సంఘాల నాయకులు, అఖిల పక్ష పార్టీల నాయకులతో బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో బీసీ, ఓసీ, ఎస్సీ కమ్యూనిటీ భవనాలకు నిధులు కేటాయించిన విషయమై కమిషనర్, చైర్‌పర్సన్‌లను ఆయా నిధులకు సంబంధించిన జీవో కాపీలు, వాటి విధి విధానాలను అందజేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. దీంతో కమిషనర్ ఏఈ వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, వినోదసాంబయ్య, పెండెం లక్ష్మీరామానంద్, ఓర్సు అంజలిఅశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేయించుకోవాలి

చెన్నారావుపేట : గ్రామంలోని ప్రజలు కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ తూటి పావని, డాక్టర్ సరోజ అన్నారు. ఈ మేరకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు ఇస్తారని, అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు చేయిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు మంజుల, సిబ్బంది ఉన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖానాపురం : అకాల వర్షాలు వడగళ్లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీసంఘం డివిజన్ అధ్యక్షుడు గట్టి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు కూలీసంఘం ఆధ్వర్యంలో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ సుభాషినికి వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికొచ్చిన పంటపై వర్షంపడటంతో నోటికందకుండా పోయిందన్నారు. వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు భారీగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం పంటల పరిశీలనకు వచ్చిన సీఎం కేసీఆర్ ఎకరాకు రూ.10వేలు ఇస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, భిక్షపతి, శంకర్, రమేష్, సదానందం, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

సంగెం : కుల సంఘ భవనాలు మంజూరు చేయాలని కోరుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పలు కులసంఘాల నాయకులు కలిశారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని గవిచర్ల గ్రామ గౌడ, రజక సంఘం నాయకులు తమ కులాలకు సంఘ భవనాలు మంజూరు చేయాలని విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గౌతమ బుద్ధుడి జయంతి



నెక్కొండ : గౌతమ బుద్ధుడి బోధనలు సమాజ అభివృద్ధికి, ప్రపంచ శాంతికి దోహదుతాయని బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా(బీఎస్‌ఐ) మండల కన్వీనర్ గారె శ్యాంప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో సంఘం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుడి జయంతి వేడుకలు నిర్వహించారు. బుద్ధుడి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుఃఖ నివారణ, అహింస, పంచశీల, అష్టాంగ మార్గాలను అనుసరించాలని బుద్ధుడు బోధించారన్నారు. ఏపీఎం శ్రీనివాస్, అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఈదునూరి యాకుబ్, నాయకులు ఈదునూరి వెంకటేశ్వర్లు, మాంకాల యాదగిరి, తాటికాయల యాకయ్య, కానుకుర్తి శ్రీనివాస్, ఈదునూరి క్రాంతి, కందిక శ్రీనివాస్, గారె వనిత, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను విజయవంతం చేయాలి



దుగ్గొండి: సమీక్షిస్తున్న ఎంపీపీ కోమల

గీసుకొండ : గీసుకొండ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 15, 16, 17వ తేదీల్లో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎస్.వీరేశం కోరారు. శుక్రవారం క్రీడల నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ విశ్వనారాయణ, నోడల్ అధికారి ఎండీ రజాక్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎ. కమలాకర్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడల్లో పాల్గొనాలి

రాయపర్తి : మండల స్థాయిలో నిర్వహించే క్రీడల్లో ఔత్సాహికులు పాల్గొనాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కోరారు. శుక్రవారం ఎంపీపీ చాంబర్‌లో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ గుగులోత్ కిషన్‌నాయక్, ఎంఈఓ నోముల రంగయ్యతోపాటు మిగతా ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 15, 16, 17న మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంతోపాటు, క్రీడా ప్రాంగణంలో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలలో 15 నుంచి 36 ఏళ్ల మధ్య వయస్సు గల వారు పాల్గొనవచ్చన్నారు. అథ్లెటిక్స్, పుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ కప్ 2023 నిర్వహణలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ తుల రామ్మోహన్, ఏపీఓ కుమార్, సర్పంచ్ గారె నర్సయ్య, కార్యదర్శి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండల స్థాయి క్రీడలను వినియోగించుకోవాలని ఎంపీపీ బాదావత్ విజేందర్, ఎంపీడీఓ భారతి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆటస్థలాన్ని శుక్రవారం పరిశీలించారు.

15 నుంచి క్రీడోత్సవాలు

నెక్కొండ : ఈ నెల 15నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు క్రీడల కమిటీ మండల అధ్యక్షుడు, ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఆర్అండ్ బీ అతిథి గృహంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కమిటీ సభ్యులు తహసీల్దార్ డీఎస్. వెంకన్న, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ రత్నమాల, ఏపీఎం శ్రీనివాస్, ఏపీఓ జాకబ్, ఆర్ఐ నరేందర్ పాల్గొన్నారు.

15న కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో ఈనెల 15, 16, 17 తేదీలలో కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ కాట్ల కోమల తెలిపారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రీడోత్సవాల నిర్వహణపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. క్రీడాకారులు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఎస్సై నవీన్‌కుమార్, ఏపీఎం రాజుకుమార్, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె



పిల్లలు, కుటుంబ సభ్యులతో సమ్మెలో జేపీఎస్‌లు

రాయపర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం తమ పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేపీఎస్‌ల అధ్యక్షుడు ఒడ్డెపల్లి రాజు, ప్రధానకార్యదర్శి శివ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. కరోనా కాలంలోసైతం కుటుంబ సభ్యులను వదిలి భయపడుతూ నిత్యం ప్రజలలో పని చేశామన్నారు. ఇప్పటికైనా తమను గుర్తించి సమస్యలను తీర్చడంతోపాటు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజిత్‌రెడ్డి, దేవేందర్, వీరేందర్, మహేందర్, పవన్, రాకేష్, సంతోష్, అభిలాష్, అస్మా, రాధిక, రోజా, తిరుపతి, రాజశేఖర్, శాంతిరాజ్, అంబేడ్కర్, సోమరాజు, అనిల్, వెంకటేష్, భరత్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోత్ నర్సింహ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా నర్సింహ మృతదేహంపై స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం, 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు కంచ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ అమీరుద్దిన్, బిల్ల ఇంద్రసేనారెడ్డి, ఉప్పరి వీరస్వామి,ఉన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన రాజారాం, అలాగే మండల కేంద్రానికి చెందిన వెంకటనర్సు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రానికి చెందిన అర్షం రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అలాగే అర్షం బాబు అనారోగ్యంతో బాధపడుతుండగా ఇరువురిని సర్పంచ్ చింతపట్ల మాలతి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

భద్రతా నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

సంగెం : రోడ్డు భద్రతా నియమాలు ప్రతీ ఒక్కరు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని పర్వతగిరి సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని తీగరాజుపల్లిలో పోలీస్ జాగృతి బృందం కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపవద్దని హెల్మెట్, సీటు బెల్టు తప్పకుండా ధరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్జుగుత్త రమగోపాల్, ఎంపీటీసీ నర్సింహాస్వామి సంగెం ఎస్సై భరత్, కళాబృందం సభ్యులు విలియమ్, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



రాయపర్తి: కల్యాణతంతులో పాల్గొన్న గ్రామస్తులు

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణ తంతును తిలకించారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

రాయపర్తి మండలంలోని కొలన్‌పల్లిలో శుక్రవారం గౌడకులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పాల్గొని భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆలకుంట రాజేందర్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగాల నర్సయ్య, రంగాచార్యులు, సోమనారాయణ, గౌడకులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఆలయం

నల్లబెల్లి : మండల కేంద్రంలో శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ఈ నెల 23, 24, 25వ తేదీలలో ప్రారంభోత్సవానికి ముహూర్తం నిర్ణయించారు. ఆలయ నిర్మాణానికి స్థలదాతలు సదానందం గుప్త, రవీందర్ గుప్త, సుదర్శన్ గుప్త, మనోజ్ గుప్తలు ముందుకు వచ్చి ఆర్యవైశ్య సంఘం, గ్రామాభివృద్ధి కమిటీతో కలిసి గ్రామంలో ఆలయం నిర్మించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



సంగెం: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



నెక్కొండలో..

సంగెం : రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు, ధాన్యం విక్రయించాలని ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాపులకనిపర్తి సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్న, వడ్ల కొనుగోలు కేంద్రాలను, షాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మొక్కజొన్నలకు క్వింటాల్‌కు రూ.1,962లు, ధాన్యం ఏ గ్రేడ్‌కు రూ.2,060లు, బీ గ్రేడ్‌కు రూ.2,040లు మద్దతు ధర అందిస్తోందన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకుని రావాలన్నారు. దళారులను ఆశ్రయించి నష్ట పోవద్దన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకు కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాపులకనిపర్తి సొసైటీ చైర్మన్ దొమ్మాటి సంపత్‌గౌడ్, సర్పంచ్ సట్ల రాజు, ఎంపీటీసీ సుతారి బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ సదిరం సారంగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సారంగపాణి, ఏఓ యాకయ్య, ఏఈఓలు సాగర్, గీత, సొసైటీ సీఈఓ రమణాచారి రైతులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము ప్రారభించి, మాట్లాడారు. కార్యక్రమంలో కొమ్ము రమేష్‌యాదవ్, గుంటుక సోమయ్య, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొనిజేటి భిక్షపతి, బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

నేడు మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో నేడు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సొసైటీ ఆవరణలో శనివారం ఉదయం 8గంటలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మక్కల కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు హాజరు కావాలని అన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని మార్కెట్‌యార్డులో నేడు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రానున్నట్లు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పులుసు అశోక్‌గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989–90సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ప్రభాకర్, దశరథం, ఎల్లగౌడ్, గోపాలచారి, దామోదర్‌రెడ్డి, రత్నంను శాలువాలతో సత్కరించారు. కర్ణాకర్‌రావు, సూర్యప్రకాశ్, ప్రభాకర్‌రావు,ఏకాంబ్రం, వాహెద్‌అలీ, సోమేశ్వర్‌రావు, నల్ల సూర్య పాల్గొన్నారు.